ప్రజాశక్తి

ఆదివారం 7 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల జిల్లాలో

రౌడీలకు స్థానం లేదు..

- ఎస్పీ ఉమామహేశ్వర్ • బల్లికురవ పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-బల్లికురవ

బాపట్ల జిల్లాలో రౌడీలకు స్థానం లేదని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా బల్లికురవ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆయన శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 1013 మంది రౌడీషీటర్లు ఉన్నారని, 39 మందిపై పిటి వారెంట్లు జారీ చేయడం జరిగిందని చెప్పారు. వీరంతా పోలీస్ నిఘాలో కొనసాగుతారన్నారు. శాంతిభద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగించే చర్యలకు వీరు పాల్పడినా.. శాఖాపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పద్ధతులు మార్చుకోని రౌడీషీటర్లు బాపట్ల జిల్లాలో ఉంటానికి అర్హత కోల్పోతారన్నారు. రౌడీ అనే పదాన్ని ప్రజలు మర్చిపోయే విధంగా రౌడీషీటర్ల ప్రవర్తనలో మార్పు వస్తేనే వారి మనుగడ ప్రజాజీవనంలో కొనసాగుతుందన్నారు. అదేవిధంగా బాపట్ల జిల్లా పరిధిలో నామ్ ఎక్స్ప్రెస్ హైవే, 16,167 ఏ, 216 ఏ, జాతీయ, రహదారులలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ రహదారులలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు ▶ 2లో

అట్రాసిటీ కేసుల్లో

శిక్షలు పడేలా చర్యలు

- శ్మశాన భూములపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలి
- సివిల్ రైట్స్ డేను నిర్వహించండి
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి కేసులు విచారణ చేసి.. నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి కేసులను సత్వరంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసుల విషయంలో కుల ధృవీకరణ పత్రాలు లేని కారణంగా కేసులు విచారణ ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసుల విషయంలో అవసరమైన కుల ధృవీకరణ పత్రాలను రెవెన్యూ అధికారులు వెంటనే విచారించి మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు శ్మశాన భూములు సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు శ్మశాన భూములు ప్రభుత్వ భూములు ఉంటే పరిశీలించాలని, లేకపోతే ప్రైవేట్ భూములను భూసేకరణ ద్వారా చేపట్టాలని మంత్రి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శ్మశాన భూములకు వెళ్లడానికి అవసరమైన దారి నిర్మించడానికి జాతీయ ఉపాధి హామీ ద్వారా అనుసంధానం చేసి మంజూరు చేయాలని చెప్పారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టిలు నివసించే గ్రామాలలో సివిల్ రైట్స్ డేని తప్పనిసరిగా నిర్వహించాలని, వీటిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితులకు వెంటనే మానిటరింగ్ బెనిఫిట్ అందజేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో గతంలో మంజూరు చేసి అసంపూర్తిగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనాలను నిర్మించడానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. నిలిచిపోయిన అంబేద్కర్ భవనాల అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు నగరంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని ఆధునీకరించడానికి రూ.75 లక్షలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజలకు గృహనిర్మాణశాఖ ద్వారా గృహాలు మంజూరు చేయడానికి అవసరమైన భూములు పరిశీలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ▶ 2లో

మహిళల కోసం

త్వరలో ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్

- పోష్ చట్టంపై ఐసీసీ కమిటీలకు అవగాహన సెమినార్లు..
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ
- బాపట్లలో శిశుగృహ, బాలసదన్, ఓహెచ్సీ సెంటర్ల సందర్శన

కలెక్టర్ వినోద్‌కుమార్‌తో మాట్లాడుతున్న రాయపాటి శైలజ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళల కోసం నాలుగు అంకెలతో ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్‌తో పాటు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ద్వారా బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడించారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని బాలసదనం, శిశుగహ, గురుకుల పాఠశాల, సఖి ఒన్ స్టాప్ సెంటర్‌లను ఆమె శనివారం సందర్శించారు. తొలుతగా బాపట్ల సందర్శనకు వచ్చిన చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో పోష్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హారాస్మెంట్) చట్టంపై ఐసీసీ (అంతర్గత ఫిర్యాదుల కమిటీలు)కు అవగాహన చేయాలని డాక్టర్ రాయపాటి శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే వేధింపులపై ఐసీసీ కమిటీలకు సరైన అవగాహన ఉండటం లేదన్నారు. త్వరలోనే పోష్ చట్టంపై అవగాహన సెమినార్లు నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ తరఫున లేఖలు పంపుతామని చెప్పారు. బాపట్ల జిల్లాలో మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు, పరిష్కారాలపై ప్రత్యేక దష్టి తో ముందుకెళ్తున్నామని, ఇందుకు కేంద్రం రూపొందించిన (గాట్ కర్మయోగి) యాప్‌ను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ దష్టికి తెచ్చారు.

శిశుగృహ, బాలసదన్‌లో ఉన్న చిన్నారులతో మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముచ్చటించి మమేకమయ్యారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో కలిసి డైనింగ్ హాలులో భోజనం చేశారు.

తల్లిదండ్రుల అనుమతి లేనిదే పంపొద్దు

ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగం చేసే ప్రదేశంలో మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు కమిషన్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లామని తెలిపారు. జిల్లాలో మహిళలు, బాలికలు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. రాష్ట్రంలో ఈ తరహావి వారానికి ఒక కేసు వస్తుందని ▶ 3లో

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

రాష్ట్ర మంత్రి డాక్టర్ డిబివి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఒంగోలు నగరంలోని హెచ్‌సిఎం సెంటర్‌లోని ఆయన విగ్రహానికి మంత్రితో పాటు కలెక్టర్, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు, నగర మేయర్ పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డిబివి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా కషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దిశగా ప్రపంచానికే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని ▶ 2లో

అట్రాసిటీ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ భవనాల్లోని హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించడానికి రాబోయే రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గహాలకు శానిటేషన్ సిబ్బందిని ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలియజేశారు

ఆధునీకరణకు నిధులు మంజూరు చేయండి

అంబేద్కర్ భవన్‌లో ఫంక్షన్ జరుపుకోవడానికి అవసరమైన ఫర్నీచర్ లేదని, భవన ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు మంత్రిని కోరారు. ట్రంకు రోడ్ విస్తరణలో హెచ్‌సిఎం స్కూలు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాల్సి ఉండటంతో ఆ ప్రాంతంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణాలు పూర్తి చేయాలి

గత ప్రభుత్వంలో మంజూరు చేసిన మధ్యలో నిలిచి పోయిన అంబేద్కర్ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మంత్రి దష్టికి తీసుకొచ్చారు. గిద్దలూరు నియోజక వర్గంలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు స్మశానాలు లేవని మంజూరు చేయవలసిందిగా కోరారు. గిద్దలూరు నియోజక వర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఆక్రమణలకు గురైన శ్మశానాలపై చర్యలేవీ.?

నియోజకవర్గంలోని నియోజకవర్గంలోని స్మశాన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ కోరారు. ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో శ్మశాన భూములు లేవని, మంజూరు చేయవలసిందిగా మంత్రి దష్టికి తీసుకొచ్చారు.

హాస్టల్స్‌కు శాశ్వత భవనాలు నిర్మించాలి

నియోజకవర్గంలోని ప్రైవేట్ అద్దె భవనాల లోని సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంత్రిని కోరారు. నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు శ్మశాన భూములు లేవని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరు ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్ ప్రైవేట్ భవనాలలో ఉంటున్నాయని, వాటి స్థానంలో సొంత భవనాలను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

అట్రాసిటీ కేసుల వేగవంతానికి చర్యలు

ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసులను వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎస్‌పి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసుల్లో బాధితులకు నష్ట పరిహారాన్ని చెల్లించడానికి తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీ లో శ్మశాన భూములు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన అనధికార సభ్యులు వై. వెంకటేశ్వర్లు, పి. మనీంధర్ దేవ్, ఎం.గురవయ్య, పి.సునీత, కె.అన్నోజి రావు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధి షేక్. మొహమ్మద్ ఖాసిం, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎం.లక్ష్మా నాయక్, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

దేశానికి అంబేద్కర్ ఇచ్చారని, ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు మాట్లాడుతూ ప్రస్తుత విగ్రహం పాతదైనందున ట్రంక్ రోడ్డు విస్తరణ అనంతరం సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివద్ధి కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ కేవలం వెనకబడిన వర్గాలకు మాత్రమే కాకుండా దేశం మొత్తానికి అంబేద్కర్ నాయకుడన్నారు. ఈ గుర్తింపు పొందిన గొప్ప మేధావి అని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ బి.చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు వెంకట్రావు, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, బిల్లా చెన్నయ్య, బిల్లా వసంతరావు, వెంగళరావు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాలో రౌడీలకు స్థానం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్నాయని, వీటి నివారణ కోసం ప్రత్యేక బందాన్ని అధ్యయనం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు కొనసాగుతాయన్నారు. ప్రజా జీవన గమనంలో శిరస్త్రాణం వినియోగం ఒక భాగం కావాలన్నారు. అదేవిధంగా జిల్లా పరిధిలోని బల్లికురవ , గురిజేపల్లి గ్రానైట్ క్వారీలలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. కార్మికుల వివరాలు వెల్లడించడంతో పాటు వారి భద్రతకు ఏ విధమైన చర్యలు, తీసుకుంటున్నారో వివరించాల్సిందేనన్నారు. ప్రతి ప్రమాదానికీ యాజమాన్యాలు బాధ్యత వహించాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఆయన సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకునేందుకు శాఖా పరంగా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు, సంతమాగులూరు సిఐ వెంకట్రావు ఎస్పీకి స్వాగతం పలికారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ నారాయణ సిబ్బంది ఉన్నారు. బల్లికురవ ఎస్ఐ నాగరాజు స్థానిక అంశాలను వివరించారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి.

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన నల్లపురెడ్డి లక్ష్మిశిరీష భర్త:టి.యల్.రాజ కోటేశ్వరరావు,మా కుమార్తె చంద్ర మల్లిక తండ్రి రాజ కోటేశ్వరరావు గారి తాలూకు దస్తావేజునెంబర్ :17824/2006 రు దస్తావేజుకు లింకు దస్తావేజు అయినటువంటి నెంబర్ :4439/2002 రు గల దస్తావేజులు2025 నవంబర్, 13వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో పొదిలిపట్టణంలో విశ్వనాపురం సెంటర్లో గల జిరాక్స్ దుకాణం నందు జిరాక్స్ చేయించుకుని వస్తూ ఉండగా సదరు ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఈఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికినట్లయితే, ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరని కోరు చున్నాను. సమాచారం తెలిపిన వారికి తగిన ప్రోత్సాహక నగదు అందజేయబడును.

వివరాలకు...
నల్లపురెడ్డి లక్ష్మిశిరీష,
హైదరాబాద్ పట్నం,
తెలంగాణ రాష్ట్రం,
సెల్ : 91 97003 24734.

నోటీసు (సెక్షన్.9 ప్రాంతీయ దివాలా చట్టం క్రింద)

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No: 19/2021

కంజుల రామ లింగారెడ్డి ... పిటిషనర్
V.s.,
ఎగ్గొను వేంకటేశ్వర రెడ్డి వగైరాలు ... రెస్పాండెంట్లు

To,
R6: ఎగ్గొను శివ సందీప్ రెడ్డి,
S/o. వేంకటేశ్వర రెడ్డి, R/o. చందవరం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో పిటీషనర్ మీపై పిటిషన్ పరిహార నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం **తే.22.12.2025** ది వాయిదా వేసియున్నారు. గాన మీరు సదరు వాయిదా రోజు స్వయంగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టు లో మీరు ఉదయం **గం.10.30** ని.లకు హాజరై సంజాయిషీ తెలపవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్మానం జరుగుతుందని ఇందుమూలంగా మీకు తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

దరిశి
తేది:06-12-2025

ఇట్లు: **శ్రీ నల్లపు సుబ్బారెడ్డి**
పిటీషనర్ తరుపు న్యాయవాది, దరిశి,
ప్రకాశం జిల్లా, సెల్: 94415 82454

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.యస్.నెం.408/2025

మధ్యలో :
జుజ్జూరి సోమశేఖర్ ..వాది
మరియు
బొద్దులూరి శ్రీనివాసరావు ...ప్రతివాది

టు :-
ప్రతివాది: బొద్దులూరి శ్రీనివాసరావు,
తండ్రి రాఘవస్వామి,
నివాసం :మధర్ & చైల్డ్ ఆఫీసుకు పడమర వైపున, రామ్‌నగర్ 3వ లైను, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా దావా సమన్లు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు దావాసమను నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 23-01-2026న వాయిదా వేసి సదరు వాయిదాను ఈపేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 23-01-2026.

ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
వాది తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.P.No. 126 / 2012
O.S.No. 10 / 1999

అత్తోటి వెంకటేశ్వర్లు – వాది
వర్సెస్
1. లక్ష్మి ఆయిల్ మిల్ R/By it's మేనేజింగ్ పార్టనర్ కూరపాటి వెంకటేశ్వర్లు & వగైరా – ప్రతివాదులు

టు,
ఆర్6. పాటిబండ్ల సురేష్, తండ్రి లేట్ రంగయ్య,
ఆర్7. పాటిబండ్ల శ్రీను, తండ్రి లేట్ రంగయ్య,
C/o పేరికట్ల భరత్ భూషణ్, దేశాయిపేట,
1st లైన్ శాంతి నగర్, వేటపాలెం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 18-12-2025** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 18-12-2025

ఇట్లు
సిహెచ్.హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.P.No. 126 / 2012
O.S.No. 10 / 1999

కొల్లా సుందరమ్మ – పిటిషనరు / వాది
వర్సెస్
1. కొల్లా నారయ్య (డైడ్) & వగైరా – రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
ఆర్8. రావెళ్ల ప్రభావతి,
భర్త హరివర్ధన రావు, కట్టావారిపాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని పిటిషనులో మీరు ప్రతివాది / రెస్పాండెంట్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 18-12-2025** కి వాయిదా వేసివున్నారు. కావున ఆ దినము **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 18-12-2025

ఇట్లు
సిహెచ్.హరికృష్ణ,
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) నంద్యాల వారి కోర్టులో

OS. No.26/2025

లింగాల గురువయ్య, 50 సం॥లు, తండ్రి గురువయ్య వ్యాపారం, ఇనెం. 9-48, పొన్నాపురం కాలనీ, నంద్యాల టౌన్ & మండలం, నంద్యాల జిల్లా ...వాది
-Vs-
కొమ్ముల పెద్ద చెన్నయ్య, 50 సం॥లు,
తండ్రి- సామేలు విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్,
రామాయపాలెం గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా, సెల్ 8978733921. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్ ప్రకటన

పై నెంబరు దావా యందు వాది పేర ప్రతివాది వ్రాయించి యిచ్చిన ప్రామిసరి నోటు మొత్తము వడ్డీతో కలిపి రాగోరి ప్రతివాది పైన దావా దాఖలు చేసియుంటున్నారు. సదరు దావాలో ప్రతివాదియైన నీకు సమన్లు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందు వల్లను, అందు నిమిత్తం ప్రతివాదివైన నీ పైన పేపరు పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు జారీ చేయుటకు ఇచ్చిన కోర్టు ఉత్తర్వు మేరకు ప్రతివాదివైన నీకు ఏమైనా అక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని 19-12-2025 వ తేదీ ఉదయం 10-30గం॥లకు హాజరై నీ ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనంతట పై కోర్టు వారు నీపరోక్షమందు దావాను పరిష్కరించుదురని యిందు మూలముగా తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 19-12-2025

ఇట్లు
B. హరి ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
నంద్యాల.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఐ.ఎ.నెం.1313/2024
ఓ.యస్.నెం.835/2024

మధ్యలో :
బండారు వెంకటేశ్వర్లు ... పిటీషనర్
మరియు
అంచిపోగుల వెంకటేశ్వర్లు,వగైరాలు...రెస్పాండెంట్స్

టు :-
R2) ఈదర వెంకటరావు,
తండ్రి Not Known,
నివాసం : ప్లాటు నెం.31, శ్రీరామ్ హైట్స్ అపార్టుమెంట్, మంగమూరు రోడ్డు, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా ఐ.ఎ. నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు ఐ.ఎ. నోటీసులు జారీచేయు నిమిత్తము తేది :19-12-2025న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షము గా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 19-12-2025.

ఇట్లు
గుడిపూడి సురేంద్ర, B.Sc., LL.B.,
యం.ప్రమోద్,
జె.అనిల్ కుమార్
వాది తరపున న్యాయవాదులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE
DRK NO. 52 / 2025

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt Ltd, Ongole Branch, Rep by its Legal Officer - DISPUTANT
VERSUS
Mr. Devathu Raja Nageswara Rao & 5 Others - OPPONENTS

NOTICE

To
Opp-5: **Mr. Devathu Chandra Sekhar,** S/o. **Samba Siva Rao,** aged about 43 Years, Occ: Business & Resident at D.No. 14-1-45(d), Gantapalem, Opp.Tyagaraja Mandiram, Ongole, Prakasam-523001, Andhra Pradesh.
Opp-6: **Mr. Devathu Yaso Krishna,** S/o. **Samba Siva Rao,** aged about 45 Years, Occ: Software Employee& Business& Resident at Vibhav Residency Flat No-SFB Gantapalem, Opp.Thyagaraju Mandiram, Ongole, Prakasam - 523001, Andhra Pradesh.

Whereas the above named disputant has instituted a claim for **Rs.2,60,823/-**(Rupees Two Lakh Sixty Thousand Eight Hundred and Twenty Three Only) against you. You are hereby summoned/noticed to appear in this tribunal (Deputy Registrar of chits) in person on **30-12-2025** at the office of Deputy Registrar of Chits, O/o. District Registrar Office, Door No.2-398/25, K.P.R Plaza, Old Guntur Road, Ongole, Prakasam District. at 11.00 AM in the morning, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you are intend to rely in support of your defence. Take notice that, in default of your appearance on the above day before mentioned, the claim will be heard and determined in your absence. Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE
DRK NO. 53 / 2025

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt Ltd, Ongole Branch, Rep by its Legal Officer - DISPUTANT
VERSUS
Mr. Kuppuru Satish & 3 Others - OPPONENTS

NOTICE

To:
Opp-1: Mr. **Kuppuru Satish,** S/o. **Subbaiah Chowdary,** aged about 42 Years, Occ: Business, Proprietor Of SS Computers, D.No.8-258, Beside Telephone Exchange, Ongole, Prakasam-523002 & Resident Of BK Enchanting Enclave, B Block-401, 4th Floor, Beside D-Mart, Trunk Road, Ongole, Prakasam-523001, Andhra Pradesh.

Whereas the above named disputant has instituted a claim for **Rs.1,39,462/-**(Rupees One Lakh Thirty Nine Thousand Four Hundred and Sixty Two Only) against you. You are hereby summoned/noticed to appear in this tribunal (Deputy Registrar of chits) in person on **30-12-2025** at the office of Deputy Registrar of Chits, O/o. District Registrar Office, Door No.2-398/25, K.P.R Plaza, Old Guntur Road, Ongole, Prakasam District. at 11.00 AM in the morning, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you are intend to rely in support of your defence. Take notice that, in default of your appearance on the above day before mentioned, the claim will be heard and determined in your absence.
Take notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS
ONGOLE

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు

ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యులు పరమేష్

ప్రజాశక్తి - కనిగిరి

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఒ.పరమేష్ తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఎస్‌ఎఫ్‌ఐ 47వ జిల్లా మహాసభ జిల్లా అధ్యక్షుడు కె.ఆరోన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తొలుత ఎస్‌ఎఫ్‌ఐ జెండాను ఎగురవేశారు. మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో పరమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మార్కాపురానికి కేటాయించిన మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధీనంలో కాకుండా పీపీపీ పద్ధతిలో నిర్మించి ప్రభుత్వం తన బాధ్యత నుంచి పక్కకు తప్పుకుని వ్యాపార కేంద్రంగా మెడికల్ కాలేజీని మార్చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీ లేని జిల్లా ప్రకాశం జిల్లా మాత్రమేనన్నారు. ప్రకటించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణం ఆగిపోయినట్లు తెలిపారు. దర్శిలో డిగ్రీ కాలేజీ లేదన్నారు. ఒంగోలు జూనియర్ కాలేజీకి సొంత భవనాలు లేవన్నారు. యర్రగొండపాలెం మోడల్ డిగ్రీ కాలేజీ నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. సంక్షేమ హాస్టళ్ళు సంక్షోభంలో ఉన్నాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే మెస్ చార్జీలు మాత్రం నాలుగేళ్లకు ఒకసారి పెంచుతున్నారని తెలిపారు. వార్డెన్లు ఇతర సిబ్బంది పోస్టులు పెండింగ్‌లో ఉండటం వల్ల పర్యవేక్షణ లోపం తలెత్తుతు

మాట్లాడుతున్న పరమేష్

న్నాయన్నారు.ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించని కారణంగా విద్యార్థులు పైచదువులకు, ఉద్యోగాలకు వెళ్లడానికి సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ రద్దు చేసిన కారణంగా ఉన్నత చదువులకు విద్యార్థులు దూరమవుతున్నారని విమర్శించారు. ఇధ్యాహ్న భోజనానికి అరకొర నిధులు కేటాయించారని, అవి సరిపోకపోవడంతో నాణ్యత లోపిస్తున్నదన్నారు.ప్రభుత్వ పాఠశాలలను మూసి వేస్తున్న కారణంగా పేదలు విద్యకు దూరమవు తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా పోరాటాలు చేస్తే సహించ లేక ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిన ఘనత ఎస్‌ఎఫ్‌ఐ సంఘానికి ఉందన్నారు. సమాజ మార్పు కోసం విలువలు కలిగిన అధికారులను రాజకీయ నాయకులను సమాజానికి అందించిందన్నారు. విద్యార్థులకు రాజకీయాలు వద్దు అని చెబుతూ స్వార్ధ రాజకీయాలను పాలకులు నడుపుతున్నారన్నారు.జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ కార్యదర్శి జివి. కొండారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి గత సంవత్సరకాలంలో జరిగిన కార్యక్రమాలు, అనుభవాలుతో కూడిన నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ప్రతినిధులు తమ అనుభవాలను విద్యారంగ సమస్యలను చర్చించారు. భవిష్యత్తు ఉద్యమానికి అవసరమైన కర్తవ్యాలను రూపొందించారు. నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. 47వ జిల్లా మహాసభ సందర్భంగా విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షుడు పాండురంగారావు అధ్యక్షత వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ కేంద్ర కమిటీ సభ్యులు పరమేశ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం నిర్వహించిన పేరెంట్స్ మీటింగులో సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా విద్యారంగ సమస్యలను కూడా చర్చించే వేదికలుగా పేరెంట్స్ మీటింగులు లేవన్నారు. విద్యార్థులు నాయకత్వపు లక్షణాలను అలవర్చుకోవాలని చదువుతో పాటు పోరాటాలు చేయాలన్నారు. మహాసభలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్.వినోద్, విజయ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 150 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ ప్రసాద్

ఇద్దరు నిందితులు అరెస్టు

రూ.8 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-చీమకుర్తి

వేర్వేరు చోరీ కేసుల్లోని ఇద్దరు నిందితులను పట్టుకొని వారి వద్ద నుంచి సుమారు రూ.8 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ దాసరి ప్రసాద్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... చీమకుర్తిలోని పిడతలపూడి రోడ్డు ఉన్న ధనలక్ష్మి గోల్డ్ షాపులో కడియాల వెంకటేశ్వరరావు అనే వ్యక్తి గత సెప్టెంబర్‌లో నకిలీ బంగారం తాకట్టు డబ్బులు తీసుకున్నారు. అనంతరం నకిలీ బంగారం అన్ని గుర్తించి దుకాణం యాజమాని భరత్‌కుమార్ ఈనెల 3న పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశాడు. పోలీసు కేసు నమోదు చేశారు. సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక తూర్పు బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద నిందితుడు కడియాల వెంకటేశ్వరరావును శనివారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి నుంచి రూ.5,40,000 లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మర్రి చెట్ల పాలెం సెంటర్‌లో తమ బంధువు లతో ఫోన్ మాట్లాడుతూని చెప్పి ఆదిపూడి వెంకట శేషయ్య అనే వ్యక్తి వృద్ధుల ఫోను తీసుకున్నాడు. వారి స్లిమ్ తీసుకొని తన ఫోన్‌లో వేసుకొని ఒటిపిల ద్వారా రూ.5, 21, 000 బెట్టింగ్‌లో పెట్టాడు. ఈ విషయం గురించి వెంకయ్య గత నెల 29న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని శనివారం అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.2,60,000, సెల్‌ఫోన్, రెండు స్లిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని బొట్లపాలెం గ్రామంలో భూసార పరీక్ష ఫలితాల కార్డుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా శిక్షణా సమన్వయకర్త ఎం.రజనీ కుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, సేంద్రీయ వ్యవసాయం గురించి వివరించారు. డిఆర్‌సి వ్యవసాధికారి వివి.శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు గురించి వివరించారు. వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రీయ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం గురించి వివరించారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యత్మక భూములను బాగుంది చేయుట, జీవన ఎరువుల గురించి ముద్రించిన కరపత్రికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిఎ శేఖర్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనిధి మేనేజర్ కే సంపత్ కుమార్

యాప్ ద్వారా

శ్రీనిధి రుణాలు రికవరీ చేయాలి

ప్రజాశక్తి - కనిగిరి

కనిగిరి వెలుగు కార్యాలయంలో విఒఎలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనిధి మేనేజర్ కె.సంపత్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధి రుణాల రికవరీ గతంలో చెక్కుల ద్వారా చేసేవారని తెలిపారు. అలా చేయడం వల్ల కొన్నిచోట్ల అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా శ్రీనిధి రుణాల రికవరీ యాప్ ద్వారా చేయాలన్నారు. అలా చేయడం వల్ల అప్పటికప్పుడే చెల్లింపు రసీదు, బకాయి వివరాలు పొందవచ్చునని తెలిపారు. రుణాలు సకాలంలో చెల్లిస్తే రూ. 90 పైసలు మాత్రమే వడ్డీ పడుతుందని తెలిపారు. ఎపిఎం అశోక్ మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఎస్.కె.మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం, రమణయ్య, ఎంఎం ఎ సి వజ్రమ్మ పాల్గొన్నారు.

అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి - కనిగిరి

సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జివి. కొండారెడ్డి కోరారు. సిఐటియు ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకూ అఖిలభారత 18వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, స్టిక్కర్, బ్యాడ్జీలు స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఏపీలో పారిశ్రామిక ప్రధాన కేంద్రమైన విశాఖ మహాసభలకు వేదిక కానున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నుంచి నాయకులు కొలువు దీరనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరచడం సిఐటియు ఆశయమన్నారు. కార్మిక, కర్షక ఐక్యతతో పెట్టుబడిదారీ విధానాన్ని పారదోలి కార్మిక రాజ్యాన్ని స్థాపించేందుకు

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై దాడి సాగిస్తుందన్నారు. అందుకు తెలుగు రాష్ట్రాలు సహకారం అందిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సిఐటియు రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కనిగిరి పట్టణ కన్వీనర్ నరేంద్ర, నాయకులు ఏడుకొండలు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చీమకుర్తి

చీమకుర్తిలోని ఎన్ఎస్‌పి కాలనీలో రూ.1.07 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. అనంతరం చీమకుర్తి పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చీమకుర్తి పట్టణ అభివృద్ధికి తన వంతు క షి చేస్తానని తెలిపారు. అనంతరం పట్టణంలో రూ.40.43 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా రూ.61.20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాదు, తహశీల్దార్ బ్రహ్మయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం గొల్లపూడి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కోటేశ్వరరావు, కందిమళ్ల గంగాధర్ రావు, సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు,రావిపాటి రాంబాబు, ఈర్ల నారాయణ, కౌన్సిలర్ గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, టిడిపి మండల కార్యదర్శి ఇస్తర్ల ఏడుకొండలు, జనసేన పార్టీ అధ్యక్షుడు తాతినేని రాము, డాక్టర్ దేవి, నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మద్దిపాడు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సురేష్ కుమార్, ఎఎన్ఎం సుధారాణి, ఎంఎల్‌హెచ్‌పి కీర్తి లక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్ బాలకోటయ్య, ఆశా కార్యకర్తలు రమాదేవి, నాగరత్నం పాల్గొన్నారు.

హోంగార్డ్‌కు ఎస్‌పి అభినందనలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో 63వ హోంగార్డ్స్ రైజింగ్ డే శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ వివిధ రకాల పోటీలు నిర్వహించారు. లాంగ్ జంప్‌లో నాగులుప్పల పాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి కొలకలూరి శ్యామ్ బాబు ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచాడు. వాలీబాల్‌లో ప్రతిభ చూసి జట్టు విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ బాబును ఎస్‌పి హర్షవర్ధన్ రాజు అభినందించి మెమెంటో అందజేశారు.

త్వరలో ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. తల్లిదండ్రుల అనుమతి లేనిదే గురుకులాల్లో విద్యార్థినులను బయటకు పంపరాదన్నారు. నైట్ సెక్యూరిటీతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలవడానికి వచ్చిన ఓ స్థానిక మహిళతో మాట్లాడి ఆమె సమస్యపై అప్పటికప్పుడు బాపట్ల టౌన్ ఎస్ఐను పిలిపించి.. చర్యలకు ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి, సోషల్ వెల్ఫేర్ డీడీ రాజదిబోర ఉన్నారు.

నిరసన ర్యాలి నిర్వహిస్తున్న సిపిఎం కార్యకర్తలు

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి - మెదరమెట్ల

నెల్లూరు ఆర్‌కెటి కాలనీకి చెందిన సిపిఎం నాయకులు పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం నేతలు డిమాండు చేశారు. హత్యను ఖండిస్తూ కొరిశపాడు మండలం ప్రసంగలపాడులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలి నిర్వహించారు. గంజాయి మత్తు పదార్థాలపై యువతను కూడగట్టి చైతన్యం తీసుకొస్తున్న పెంచలయ్యను హత్య చేయడం నీచమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఆంజనేయులు, శివ కోటేశ్వరరావు, కంచర్ల సుధాకర్, కంచర్ల హరిబాబు, నందికోలు రాజారావు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నేత మృతికి సంతాపం

ప్రజాశక్తి - నగరం

ఎవిపికె సుబ్రమణ్యం

రిటైర్డ్ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, ప్రజా తంత్ర ఉద్యమం నాయకులు ఎవిపికె సుబ్రహ్మణ్యం అనారో గ్యంతో మరణించారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ మణిలాల్, సిఐటియు మండల నాయకులు కె గోపి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి సుబ్రహ్మణ్యం సంతాపం ప్రకటించారు. సుబ్రహ్మణ్యం మాస్టారు మండలం లో ధూళిపూడి పాఠశాల్లో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం నగరంలో టైపు ఇనిస్టిట్యూట్ నడుపుతూ ఉపాధ్యాయ వృత్తిలో చేరారని, యుటిఎఫ్‌తో పరిచయం వల్ల సిఐటియు, యుటిఎఫ్ కార్యక్రమాల్లో క్రియాశీల కార్యకర్తగా పాల్గొన్నారు. మండలంంలో సిఐటియు, సిపిఎం వంటి ప్రజాతంత్ర ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆయన కుటుంబానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీవ్రమైన లోటని అన్నారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం ఉదయం జరుగుతాయని సిఐటియు నాయకులు సిహెచ్ మణిలాల్ తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య యాజమాన్యం

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మార్టూరు

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ మొదటి లెవెల్ పరీక్షలో స్థానిక శ్రీ చైతన్య పాఠశాల్లో 3 నుండి 10వ తరగతి చదువుతున్న 365 మంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఈనెల 28న జరగనున్న రెండో దశ పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ శనివారం తెలిపారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్, ఆప్టిట్యూడ్, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్టుల్లో నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో గణితంలో 101, సైన్స్ 67, ఇంగ్లీష్ 94, ఆప్టిట్యూడ్ 38, జనరల్ నాలెడ్జ్‌లో 65 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ఎజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య, రీజినల్ ఇంచార్జ్ జి అప్పాజీ అభినందించారు.

13న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - అద్దంకి



జడ్జి డిఎన్‌వి లక్ష్మి

ఈనెల 13న స్థానిక కోర్టు సముదాయం ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి తెలిపారు. లోక్ అదాలత్‌లో అద్దంకి, జె పంగులూరు, కొరిశపాడు, మార్టూరు, సంతమాగులూరు, బల్లికురవ పరిధిలో కేసులు రాజీ చేసుకునే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పోలీసులు, న్యాయవాదులకు సూచించారు. ఒక్కసారి రాజీ పడిన కేసులకు ఎలాంటి అప్పీలు ఉండవని అన్నారు. ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.

వలేటి కృష్ణయ్య పాఠశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఇంకొల్లు

మాట్లాడుతున్న పిడి రామలింగం

మండలంలోని గంగవరం వల్లేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు, దాత వలేటి కృష్ణయ్య ఆశయాలకు అనుగుణంగా పాఠశాల అభివృద్ధి, విద్యాభివృద్ధి చేయటంలో ముందు ఉంటుందని ఎస్ఇ ఆర్‌టి పిడి రామలింగం అన్నారు. మండలంలోని గంగవరం హై స్కూల్ 6వ తరగతికి చెందిన నూతన తరగతి గదిని ప్రారంభించారు. ఐఎఫ్‌పి ప్యానెల్స్ ప్రతి తరగతి గదికి ఏర్పాటుతోపాటు ఆధునిక గ్రంథాలయం ప్రారంభోత్సవంలో మాట్లాడారు. విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావానికి గురికాకుండా పుస్తక పఠనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠ్య పుస్తకాలతో పాటు అదనపు మంచి పుస్తకాలు చదవడం అలవర్చుకోవటం వలన విద్యాభివృద్ధి, జ్ఞానం తోపాటు, జ్ఞాపక శక్తి, మానసిక పరిపక్వత పెరుగుతుందని అన్నారు. సినిమా డైరెక్టర్ అరికట్ల ప్రసాద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి చేయటం గొప్ప విషయం అన్నారు. డిప్యూటీ డిఇఒ గంగాధర్ మాట్లాడుతూ గంగవరం తోపాటు పరిసర గ్రామస్తులు తమ పిల్లలను పాఠశాకు పంపించి పాఠశాల అభివృద్ధికి దోహదం చేయాలని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతులు పాఠశాల్లో పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేస్తున్నందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విద్యా బోధన విషయంలో ఎలాంటి అధైర్యపడవలసిన అవసరం లేదన్నారు. పాఠశాల చైర్మన్ వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ పాఠశాల్లో విద్యార్థులకు తగిన విధంగా ఉపాధ్యాయులు లేనప్పటికీ డిప్యూటేషన్‌పై తిమ్మసముద్రం స్కూల్ నుంచి గంగవరం పాఠశాలకు అధికారుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ వేణుగోపాల్, స్కూల్ వ్యవస్థాపక వంశస్థులైన వలేటి అంజయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎన్ సమత ఉపాధ్యాయులతోపాటు పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

తీర్పు వచ్చే వరకు కనెక్షన్లు ఇవ్వొద్దు

విద్యుత్ అధికారులకు ఆటోనగర్ సభ్యుల వినతి

ప్రజాశక్తి - చీరాల

వినతి పత్రం అందిస్తున్న ఆటో నగర్ సభ్యులు

మండలంలోని ఈపూరుపాలెం పంచాయితీ పరిధిలోని ఆటోనగర్‌లో ఎపిఐఐసి కేటాయించిన స్థలాల వివాదం హైకోర్టులో కొనసాగుతున్న నేపథ్యంలో కొత్త నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని ఆటోనగర్ స్థలాల లబ్దిదారులు విద్యుత్ అధికారికి, ఈపూరుపాలెం పంచాయితీ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. గత 30 ఏళ్లుగా రోడ్లు, విద్యుత్ స్తంభాలు, భద్రతా ఏర్పాట్ల కోసం స్థానికంగా ఉన్న 600 కుటుంబాలు ఒక్కొక్కరు రూ.7,500 చొప్పున డిడిలు చెల్లించి ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఇటీవల బయటి ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఆన్‌లైన్‌లో స్థలాలు బుక్ చేసుకుని స్థానికులకు మొండి చేయి చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోనగర్‌కు కేటాయించిన స్థలాలు వాస్తవ లబ్దిదారులకు ఇవ్వకుండా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ వివాదం హైకోర్టు పరిధిలో ఉన్నందున కేసు పరిష్కారం అయ్యే వరకు కొత్త నిర్మాణాలకు ఏ విధమైన కరెంట్ కనెక్షన్లు మంజూరు చేయకూడదని కోరారు. కార్యక్రమంలో శంకర్రావు, పి కొండయ్య, సలీం, దావూద్, బుడే పాల్గొన్నారు.

రేపల్లెలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి - రేపల్లె

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడ మైదానం నుండి అంబేద్కర్ యువత, యువజన సంఘ నాయకుల ప్రతినిధులు కొవ్వొత్తుల ర్యాలీ శనివారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని మొట్ట మొదటి సారి పూజ దమ్మ గజ దజ బంతే జి వేదమంత్రాల సాక్షిగా అత్యంత వైభవంగా పూజ నిర్వహించారు. ఐఆర్‌ఈఎఫ్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రెబ్బా ఇమ్మానియేల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమైక్య అధ్యక్షులు దారం సాంబశివరావు, సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్, దర్శి భాస్కరరావు, గాలి సురేష్, దోవ రమేష్ రాంజీ, చెరుకూరి లక్ష్మణరావు, వాగోలు రమేష్, సముద్రాల ప్రభుకిరణ్, కర్ర భాస్కర్, అంబటి జాకోబ్, కంచర్ల వెంకట్రావు, మోక్షానందం, కరిముల్లా బేగ్, ఆవుల సాంబశివరావు, దున్న రాబర్ట్, జూలకంటి బుజ్జిబాబు, భాస్కర్, కిషోర్, బేతపూడి వెంకటేశ్వరరావు. ఆలూరి బిక్షాలు, కూచిపూడి రవీంద్ర, కూచిపూడి మోహనరావు, ఎస్‌కె మొహిద్దిన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు అమర్నాథ్ దాసరి, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఎస్‌కె సాజిద్ భాష, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, వాగోలు బాబురావు, బి అంక నాగదేవి, ఆర్ కోదండరాం, సుధీర్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహణపై విచారణ

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థులను విచారిస్తున్న ఎంఈఓ వీరాంజనేయులు

పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్నం భోజనం నిర్వహణపై ఎంఇఒ గోగుల వీరాంజనేయులు శనివారం విచారణ జరిపారు. పాఠశాల్లో మధ్యాహ్న భోజనం సక్రమంగా ఉండటం లేదని శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ డేలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు, ఉపాధ్యాయుల ముందు ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయన పాఠశాలకు చేరుకొని విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరణ కోరారు. మొదట విద్యార్థులను ప్రశ్నించారు. కూరలు బాగుండటం లేదని, మాడిపోయిన వాసన వస్తున్నాయని విద్యార్థులు చెప్పారు. తగినంతగా నూనె కూడా కూరల్లో లేకపోవడంతో తినాలంటే ఇష్టపుట్టడం లేదని విద్యార్థులు తెలిపారు. అన్నం పాఠశాల్లో వండి, కూరలు ఇంటి దగ్గర వండుకొని తీసుకొస్తున్నారని విద్యార్థులు చెప్పారు. కూరలు బాగుండటం లేదని అడిగితే, తాము వండేది అంతేనని వంట మనిషి సమాధానం చెబుతున్నాడని విద్యార్థులు అన్నారు. తరువాత ఉపాధ్యాయుల వివరణ అడిగారు. ఉపాధ్యాయులు కూడా ఈ విషయం విద్యార్థులు చాలా రోజుల నుండి తమకు చెబుతున్నారని, కూరలు అంత రుచిగా ఉండటం లేదనేదనేది వాస్తవమని ఉపాధ్యాయులు చెప్పినట్లు ఎంఇఒ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నుండి వచ్చిన వివరణలను నివేదిక రూపంలో డిఇఒకు పంపినట్లు తెలిపారు.

బహుమతులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

కలెక్టర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో అన్ని కేటగిరీలకు చెందిన దివ్యాంగులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి ఆటలు పోటీలు నిర్వహించారు. పోటీల్లో జిల్లా స్థాయి 100 మీటర్ల పరుగు పందెం సీనియర్ బాలల విభాగంలో ప్రథమ, ద్వితీయ శ్రేణి విజేతలుగా నిలిచారు. జూనియర్స్ బాలికల విభాగం 100 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో అద్దంకి బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి సువార్త ద్వారా విజేతలకు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎపి దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి, బాపట్ల ఆర్డీఒ పి గ్లోరియ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - వేటపాలెం

మాట్లాడుతున్న ఎన్ పూర్ణచంద్రరావు

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ ప్రాంగణ ఎంపికలు రెండు రోజులు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ క్యాంపస్ రిక్రూట్మెంట్‌కు హాజరైన ప్రతినిధులు మొదటగా కంపెనీ ఆవిర్భావం, కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు, ఎంపిక కాబోయే విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలు, భాధ్యతలు, కంపెని కల్పించే సౌకర్యాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో బిటెక్ ఇసిఇ నుండి 120మంది, ఇఇఇ నుండి 40 మంది విద్యార్థులు ఎంపికలకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. మొదట వ్రాత పరీక్షలో ఇసిఇ నుండి 90 మంది, ఇఇఇ నుండి 28 మంది ఇంటర్వ్యూకు ఎంపిక అయ్యారు. ఈ కళాశాల ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రు.3లక్షల జీతం, ఇతర అలవెన్సులు ఇవ్వనున్నట్లు ఎంపికల అధికారి ఎన్ పూర్ణచంద్రరావు తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం

ఐక్య పోరాటం అవసరం: కెవిపిఎస్

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న రఘురామ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రకాశం జిల్లా బందం శనివారం ఒంగోలులోని హెచ్‌సిఎం సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది. అనంతరం జరిగిన సభలో దేశంలో నెలకొంటున్న మత-సామాజిక ఉద్రిక్తతలపై కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న హత్యలు, దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నప్పటికీ వాటిని అరికట్టేందుకు కేంద్రం చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేశపోగు మోజెష్, నాయకులు దిడ్ల నారాయణరావు, గూడవల్లి వెంకటేశ్వర్లు, గద్దల లాజర్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రంలో..

రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ల గడిచినా నేడు దేశ ప్రజాస్వామ్యం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని కెవిపిఎస్ నాయకులు చీకటి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం గాంధీనగర్‌లోని భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, జబ్బారు, ఎస్డీ హుస్సేన్, ఇతరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న చీకటి శ్రీనివాసరావు

సాయుధ దళాల పతాక దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్

సైనికుల త్యాగాలు మరువలేనివి..

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ భద్రత కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న సైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సాయుధ దళాల పతాక దినోత్సవం కార్యక్రమానకు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధదళాల పతాక దినోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

2024 సంవత్సరంలో ఈ కార్యక్రమంలో భాగంగా సైనిక కుటుంబాల సహాయనిధికి బాపట్ల జిల్లా నుండి రూ.16 లక్షల 80 వేలు సేకరించి విరాళంగా అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని, ఈ సందర్భంగా డిసెంబర్ 16న రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రశంసాపత్రం అందుకోవడానికి ఆహ్వానం అందిందని తెలిపారు. ఈ సంవత్సరం రూ.25 లక్షల విరాళాల సేకరణకు నిర్దేశించినట్లు, ఈ మొత్తం సేకరించి సైనిక సహాయనిధికి అందజేసి జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ విరాళాలు అందజేయాలని, తనవంతు విరాళం సహాయ నిధికి అందజేశారు.

పదవీవిరమణ పొందిన సైనిక కుటుంబాలకు హెల్త్ క్యాంపులు నిర్వహించుటకు, వారి సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ జిల్లా సైనిక సంక్షేమ అధికారికి సూచించారు. జిల్లాలో సైనిక కుటుంబాలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రతిరోజు ఉదయం 11 నుంచి 12 గంటల వ్యవధిలో జిల్లా కలెక్టర్ వారిని సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్ గుణ శీలా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంస్థ రాష్ట్ర ప్రెసిడెంట్ తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

గృహ వసతుల పెంపుపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పర్యాటక అభివద్ధికి గ్రామాలలో గృహ వసతుల పెంపుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకం పెంపుదలకు ప్రధాన్ మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బడుగుల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి చేశారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య తెలిపారు. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఒంగోలు, మాతా శిశు వైద్యశాలలోని గర్భిణులు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాతా శిశు వైద్యశాల పిడియాట్రిక్ హెచ్ఒడి డాక్టర్ సంధ్య, డాక్టర్ షేక్ హసీనా, మాలమహానాడు నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలల్లో అవకతవకలు వెలికితీయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల పేరుతో జరుగుతున్న అక్రమాలపై విద్యాశాఖ మేల్కొని విస్తత స్థాయి తనిఖీలను ప్రారంభించింది. ప్రస్తుతం నడుస్తున్న 96 ఎయిడెడ్ పాఠశాలలు, గతంలో మూతపడిన 17 పాఠశాలలుమొత్తం 113 పాఠశాలలు విచారణ జాబితాలోకి వచ్చాయి. జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్‌కుమార్ ఇతర మండలాల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి టూ మెన్ కమిటీలు ఏర్పాటు చేసి, ప్రతి పాఠశాలపై 30 రకాల కీలక వివరాలను పరిశీలించి, నిర్ధారణ పత్రాలతో పాటు రిపోర్టును డిఇఒ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు కోడూరి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్ని రకాల డాక్యుమెంట్లను, రికార్డులను పూర్తిగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

సర్వేరెడ్డిపాలెంను

దత్తత తీసుకోవటం అభినందనీయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భగీరథ కెమికల్స్ చేపడుతున్న సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. సంస్థ సిఎస్ ఆర్‌లో సర్వేరెడ్డిపాలెం గ్రామంలో రూ.32 లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు గ్రామాన్ని దత్తత తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఒంగోలు మండలం, సర్వేరెడ్డిపాలెం గ్రామంలో పిఠభాగంగా భగీరథ ఇండస్ట్రీస్ సహకారంతో ఎస్‌కెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 18 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి ఆర్‌ఓ ప్లాంట్‌ను శనివారం కలెక్టర్ పి రాజాబాబు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతా రామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, భగీరథ ఇండస్ట్రీస్ ప్రతినిధులలతో కలిసి ప్రారంభించారు. అనంతరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీ పై గ్రామ ప్రజలకు పశువుల దాణాను పంపిణీ చేసి, మొక్కలు నాటారు. తరువాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.లక్ష్మీప్రసన్న, సిపిఒ సుధాకర్‌రెడ్డి, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభించిన కలెక్టర్ రాజాబాబు

ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజాబాబు

8న 'క్విస్'లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

- వర్చువల్ గా పాల్గొననున్న ప్రధాని నరేంద్రమోడీ
- మూడోసారి నోడల్ సెంటర్‌గా క్విస్ కళాశాల
- వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్ననున్న 20 టీమ్‌లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో ఈ నెల 8, 9వ తేదీ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 (ఎస్ఐహెచ్-2025) నిర్వహించనున్నారు. 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' 2025 సాఫ్ట్ వేర్ ఎడిషన్ ఫైనల్ పోటీలకు ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇవ్వనుందని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సూర్య కల్యాణ్ చక్రవర్తి శనివారం ప్రారంభించారు. స్మార్ట్ఇండియా హ్యాకథాన్‌కి క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మూడోసారి ఆతిథ్యం ఇస్తుందని తెలియజేశారు. గతంలో హార్డ్ వేర్ ఎడిషన్, సాఫ్ట్ వేర్ ఎడిషన్ నిర్వహించామని ఈఏడాది సాఫ్ట్‌వేర్ ఎడిషన్ కి ఆతిథ్యం ఇస్తున్నామన్నారు. క్విస్ కళాశాలకు మూడోసారి అవకాశం ఇచ్చినందుకు ఏఐసీటీఈ, విద్యామంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్‌కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో కేవలం మూడు కాలేజీలను మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని, దానిలో తమ కళాశాల ఒకటి అని ఆయన అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి 20 టీమ్‌లు ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో పాల్గొని నాలుగు ప్రాబ్లమ్ స్టేట్మెంట్లకు పరిష్కారాలు కనుక్కుంటారని అన్నారు. క్విస్‌తో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని మరో 60 విద్యాలయాలు, ఐఐటీల్లో జరిగే ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో ప్రధాని నరేంద్రమోదీ 8వ తేదీ వర్చువల్‌గా విద్యార్థులతో మాట్లాడతారని చెప్పారు. వికసిత భారత్, ఆత్మ నిర్భర భారత్, మేక్ ఇన్ ఇండియా లక్ష్యంగా ఇన్నోవేషన్ తదితర అంశాలపై ప్రధాని మాట్లాడనున్నారని, విద్యార్థులకు ప్రధాని మోడీ చేసే సూచనలు వినేందుకు తమ విద్యార్థులు ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఎస్ ఐ హెచ్ 2025 క్విస్ నోడల్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు, కో- కన్వీనర్ డాక్టర్ భార్గవ్, వివిధ విభాగాల హెచ్ ఓడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్మార్ట్ఇండియా హ్యాకథాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి

8160 మంది పోటీదారులు...

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 కోసం దేశవ్యాప్తంగా 1,42,715 టీమ్‌లు తమ ఐడియాలతో ముందుకు వచ్చారు. వారిలో 1360 టీమ్‌లను ఫైనల్స్‌కు ఎంపిక చేశారు. మొత్తం 60 నోడల్ సెంటర్లలో దాదాపు 8160 మంది పోటీ పడనున్నట్లు ఏఐసీటీఈ ప్రకటించింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులను వేర్వేరు రాష్ట్రాల్లోని నోడల్ సెంటర్లకు పంపేలా చర్యలు తీసుకున్నారు. ఒక జట్టుగా ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లపై పరిష్కారం చూపనున్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

అంబేద్కర్‌కు ఎస్పీ నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన మహానుభావులన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించి, శక్తిమంతమైన దేశ నిర్మాణంలో తోడ్పడాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణకుమార్, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, సిఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, పాండు రంగారావు, ఆర్ఐ రమణారెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

చెక్కును అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరంకు చెందిన జింక అరుణ ఆరోగ్యానికి సంబంధించి సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ32 వేల విలువైన చెక్కును ఆమె భర్త జింక వెంకట్రావుకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిలకలూరిపేటలోని ఆయన స్వగృహంలో శనివారం అందజేశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం స్థానిక తెలుగుదేశం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహనరావు ప్రోత్సాహంతో మంత్రి సిఫార్సుతో సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాదిమందికి సిఎం సహాయ నిధి ఇప్పించామని తెలిపారు. ఆరోగ్యం బాగా లేనే వారందరికీ ఈ నిధులు చాలా ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గరిమిడి జగన్మోహనరావు పాల్గొన్నారు.

బల్లికురవ : అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిలకలూరిపేటలోని తన నివాసంలో 43 మంది లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదల ఆరోగ్యం బాగు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు వైద్య సేవలు విస్తరిస్తున్నాయని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఆయుష్మాన్ భారత్ ఆసుపత్రుల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల : సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం వంటిదని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.73.72 లక్షల విలువైన చెక్కులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసి ఛైర్మన్ కొతరపు జనార్ధనరావు, మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పట్టణ అధ్యక్షుడు డివి సురేష్, పిక్కి నారాయణ, వల్లెపు వేణు, గూడూరు శివరాం ప్రసాద్, కీర్తి పూర్ణ, వెల్డింగ్ బాబు, గుర్రం వెంకటేశులు, నక్కల శీను, బుర్ల వెంకట్రావు, పులి వెంకట నారాయణ, ఆసాది వీర్లంకారెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్‌ను ఆయన పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత రెండేళ్ల కాలంలో జిల్లాలోనే అత్యధిక ప్రమాదాలకు గురైన ప్రాంతం సంతమాగులూరు మండలం అన్నారు. గత మూడు నెలల్లో ఈ పోలీసు స్టేషన్ పరిధిలో 26 రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. ఇందులో పలు మరణాలు సంభవించగా కొంతమందికి తీవ్ర గాయాలైనట్లు కేసులు నమోదయ్యాయని తెలిపారు. మండలంలో రెండు జాతీయ రహదారులు విస్తరించి ఉన్నందున ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి వేగ నియంత్రణకు కావలసిన చర్యలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణ ఏజెన్సీలు లేదా రోడ్లు భవనాల శాఖ అధికారులు, పోలీసులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి, మహిళలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి విక్రయ దారులపై జిల్లాలో 49 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి విక్రయ దారులైన 260 మందిపై రౌడీ షీట్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. గంజాయి వినియోగం, విక్రయంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. నేరాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో డిఎస్పి జి రామాంజనేయులు, సిఐ కె వెంకటరావు, ఎస్ఐ పట్టాభిరామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి బి ఉమామహేశ్వర్

14న విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - పంగులూరు

యలగాల సుబ్బారావు స్మారక ప్రతిభా ప్రోత్సాహక బహుమతుల పరీక్ష ఈనెల 14న కొరిశపాడు మండలం రావినూతల జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షలకు అద్దంకి, పంగులూరు, కొరిసపాడు, బల్లికురవ, ఇంకొల్లు మండలాల పరిధిలోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని చెప్పారు. ఈ పరీక్ష పత్రంలో 10వ తరగతిలో నవంబర్ 30 వరకు జరిగిన సిలబస్‌కు సంబంధించిన ప్రశ్నలు, 8,9వ తరగతులకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షకు ఓసి, బీసీ, ఎస్సీ, ఎస్టీలు మూడు క్యాటగిరీలుగా చేసినట్లు చెప్పారు. ప్రతి పాఠశాల నుండి ఒక్కో కేటగిరి నుండి నలుగురు విద్యార్థుల చొప్పున మూడు కేటగిరీలకు 12 మంది విద్యార్థులకు తగ్గ కుండా ఈ పరీక్షకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని చెప్పారు. గణితం 50 ప్రశ్నలు, ఫిజికల్ సైన్స్ 25 ప్రశ్నలు, జీవశాస్త్రం 25 ప్రశ్నలు కలిపి 100 ప్రశ్నలకు ప్రశ్నపత్రం ఉంటుందని తెలిపారు. గెలుపొందిన విజేతలకు కేటగిరీల్లో ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు ఇస్తామని చెప్పారు. ఇవి కాకుండా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.20వేల నగదు అందజేస్తామని అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతిగా రూ.3వేల నగదు బహుమతితో పాటు జ్ఞాపిక అందజేస్తామని చెప్పారు. పాఠశాలల నుండి కనీసం 8 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైన పాఠశాలల విద్యార్థులకే ఇస్తామని తెలిపారు. విద్యార్థులు ఆయా హెచ్‌ఎంల నుండి ధ్రువీకరణ తీసుకురావాలని అన్నారు. భోజన, వసతులు కల్పిస్తామని తెలిపారు.

నగదు బహుమతి అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక బాలికోన్నత పాఠశాల్లో గతేడాది 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఎస్‌కె సమీరా, పి లక్ష్మీ ప్రసన్నకు రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు ధర్మపత్ని ప్రసన్న ఒక్కొక్కరికి రూ.5వేల నగదు బహుకరించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ రాత పుస్తకాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం రోటరీ రోటరీ సేవలను అభినందించారు. కార్యక్రమంలో నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, కాసా అశోక్, హెచ్‌ఎం పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న ఎస్ఎంసి సభ్యులు

ప్రభుత్వ పాఠశాలకు విరాళం

ప్రజాశక్తి - మార్టూరు

ద్రోణాదుల మండల పరిషత్ పాఠశాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులైన బండి పవన్ రూ.20 వేల నగదు, డొక్కా సీతమ్మ చిత్రపటాన్ని ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హెచ్‌ఎం పి వీరాంజనేయులుకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయటం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పరామర్శిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి సిహెచ్ అశోక్‌కుమార్

డాక్టర్ చింతలపూడి పరామర్శ

ప్రజాశక్తి - బల్లికురవ

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నరసరావుపేట జిబిఆర్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఎస్ఎల్ గుడిపాడు వైసిపి నాయకులు కృష్ణారెడ్డిని, ఆయన కుమారున్ని వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ దేవినేని కృష్ణ బాబు ఉన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

శింగరకొండపాలెంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా 7వ రోజు ఘన వ్యర్థపదార్థాల నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ డి రవీంద్ర వివరించారు. కార్యక్రమంలో స్వచ్ఛంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాస్, కన్వీనర్ వేటి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్ షర్మిలరాణి, డి రాజశేఖర్, అశోక్ కుమార్, శికామణి, మస్తాన్ వలి, డి గంగయ్య పాల్గొన్నారు.

వైదన చెరువు వేలం

ప్రజాశక్తి - బల్లికురవ

వైదన పంచాయతీలోని పెద్ద చెరువు, చిన్న చెరువులో 2025-27కు చేపలు పెంచి పట్టుకునేందుకు శనివారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో వెన్న రవీంద్రరెడ్డి రూ.36,51,500కు పాట పాడి దక్కించుకున్నారు. చెరువులో చేపలు పెంచి పట్టుకునేందుకు అనుమతులు పొందారని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

చిత్రపటానికి నివాళ అర్పిస్తున్న దృశ్యం

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని కొప్పరపాలెంకు చెందిన గొర్రెపాటి ఆదాం అనారోగ్యంతో ఇటీవల మరణించారు. అతని కుటుంబాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం పరామర్శించారు. ఆదాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబడిపూడికి చెందిన జొన్నలగడ్డ బాలచంద్రుడు సతీమణి సౌజన్య ఇటీవల విషజ్వరంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వేమవరం ముద్దన సాంబమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు గొట్టిపాటి మారుతి, మందలపు సుధాకర్, ధూళిపాల హనుమంతరావు, సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మలినేడి గోవిందరావు ఉన్నారు.

పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

సంతమాగులూరు : మండలంలోని కొప్పరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గుంజి హనుమంతరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయన నివాసానికి వెళ్లి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొప్పరంలో హనుమంతరావు మృతి తీరని లోటని మంత్రి అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి, కంచేటి మురళి, మాజీ సర్పంచి కుంచాల వీరనారాయణ, పసుపులేటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పిడిసిసి బ్యాంకు పథకాలపై కళాప్రదర్శన

బ్యాంకు పథకాలపై కళాప్రదర్శన

ప్రజాశక్తి - అద్దంకి

ఒంగోలు పిడిసిసి బ్యాంకు ఆదేశాలతో బ్యాంక్ చైర్మన్, సీఈఓ, మేనేజర్, సొసైటీ సీఈఓ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మనంపాడులో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై నాబార్డ్ సౌజన్యంతో కళాజాత, వీధినాటిక, తాడేపల్లిగూడెం సాహితీ కళాసమితి కళాకారులచే నగదు రహిత లావాదేవీలతోపాటు బ్యాంకు అందించే విషయాలపై రైతులు, మహిళలు, ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీధి నాటిక కళ ప్రదర్శనల ద్వారా చైతన్యం నిర్వహించారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - పంగులూరు

మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు శనివారం తెలిపారు. మండలంలోని బైటమంజులూరుకు చెందిన సరికొండ ఆదిరాజు భార్య కొండమ్మ గత నెల 29న ఇంటి నుంచి వెళ్లిపోయిందని, తిరిగి రాలేదని తెలిపారు. ఆమెకు మతిస్థిమితం లేదని, పగటిపూట గ్రామంలో తిరుగుతూ రాత్రి ఇంటికి వచ్చేదని, నవంబర్ 29 నుండి ఇంతవరకు ఇంటికి రాలేదని తెలిపారు. ఈ విషయమై ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 91211 02152, 91211 02166 నెంబర్లకు, విజయలక్ష్మి 63049 52840 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అద్దంకిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళి

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న భట్టిప్రోలు ఎంపీపీ

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎన్ బాబురావు మాట్లాడారు. విభిన్న వైరుధ్యాలు, విభిన్న సంస్కృతులు, మతాలున్న భారతదేశంలో ప్రజలందర్నీ ఒకచోట చేర్చింది, ఐక్యంగా కలిసి జీవించే హక్కులు కల్పించింది రాజ్యాంగమేనని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మధ్య మతాలు, కులాలు, సాంప్రదాయాలు, ప్రాంతాల పేరుతో విడగొట్టి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. సిపిఎం నాయకులు ఎం వసంతరావు, పి కొండయ్య, డి నారపరెడ్డి, ఎల్ జయరాజు, ప్రజా సంఘాల నాయకులు ఇమ్మానియేల్, శ్రీనివాసరావు, సాంబయ్య, ఆదిశంకరరావు పాల్గొన్నారు.

మేదరమెట్ల : అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మేదర మెట్ల, కొరిశపాడు, పమిడిపాడు గ్రామాల్లో శనివారం పూలమాలతో నివాళులర్పించారు. మేదరమెట్ల లో దళిత యువజన వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో అనిల్ కుమార్, బొనిగల శ్రీనివాసరావు, మద్దు మాల వీరస్వామి, మేడికొండ రామారావు, జ్యోతి రమేష్ బాబు, పి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

నిజాంపట్నం : మండల కేంద్రం నిజాంపట్నంలో టిడిపి కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదర్ బాబు, పచ్చుపట్ల గంగరాజు, కొల్లూరి హనుమంతరావు, నిజాంపట్నం సొసైటీ డైరెక్టర్ కేసన మోహనరావు, నీటి సంఘం డీసీ వైస్ ఛైర్మన్ నక్కల పోలిరాజు, కొనికి వెంకట్రావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు బడుగు శివ రాకేష్, గాలి రాజు, నర్రా వెంకటేశ్వర్లు, సుందరరావు, కన్నేటి శ్రీనివాసరావు, శీలం కోటి పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా తహశీల్దారు ఎవిఎస్ శ్రీనివాస్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ డిటి భాగ్యరాజ్, ఆర్ఐ రాజేష్ పాల్గొన్నారు.

బల్లికురవ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దారు రవి నాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ పోతురాజు పాల్గొన్నారు.

రేపల్లె : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ నివాళులర్పించారు.

అద్దంకి : పట్టణంలోని బంగ్లా రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మారెళ్ళలో వెల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో ఎంపిటిసి పాలపర్తి సుబ్బారావు, జి ఆంజనేయులు, ఏడుకొండలు, జి శ్రీను, ఇస్తాల గోపి, వి అయ్యప్ప, కె శ్రీను, వెల్లంపల్లి శ్రీను, గుర్రాలు ఏడుకొండలు, డి ఆంజనేయులు, పి నాగరాజు పాల్గొన్నారు.

చిన్నగంజాం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దారు జె ప్రభాకరరావు నివాళులర్పించారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. 75ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎదురైనా అనేక సవాళ్ళకు రాజ్యాంగం పరిష్కారం చూపిందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సుజాత, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి పాల్గొన్నారు.

పర్చూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైసీపీ ఇంచార్జ్ గాదె మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు శనివారం వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి, బొమ్మల సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నూతలపాటి బలరాం, జంగా వంశీ, మల్లా శ్రీనివాసరావు, కుమ్మరి చందు, బండారు ప్రభాకరరావు, గుజ్జర్లపూడి చిన్న, మువ్వల రాంబాబు, ద్రోణాదుల సర్పంచ్ వంకాయలపాటి భాగ్యరాజు, మైలా నాగేశ్వరరావు, శ్రీహరి, రాఘవయ్య, రూబేను, ప్రత్తిపాటి రవీంద్ర, జంగా జోషఫ్, దాసి రూబేను, శీలం యిర్మీయా, కంచనపల్లి రమేష్, శాంతారావు పాల్గొన్నారు. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దారు బ్రహ్మయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిటి మాధవి లత, విఆర్ఓలు వై శ్రీనివాసరావు, హుస్సే పాల్గొన్నారు.

భట్టిప్రోలు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిపి దావూరి లలిత కుమారి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, ఎంపిడిఓ ఎస్ వెంకట రమణ, ఎంఈఓ నీలం దేవరాజు, డిప్యూటీ ఎంపిడిఓ విజయబాబు, ఎఓ సిహెచ్ జలజ, ఎఇ పిఆర్ సేతు రామచంద్రరావు పాల్గొన్నారు.

చీరాల : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక ముక్కోణం పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి శాసన సభ్యులు ఎంఎం కొండయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, మాజీ జెడ్‌పిటిసి గుద్దండి చంద్రమౌళి, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ పాల్గొన్నారు. ప్రజా వేదిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రజా వేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసు రత్నం నివాళులర్పించారు. కార్యక్రమంలో గుమ్మడి రత్నప్రకాష్, దేవరపల్లి అబ్రహం, దేవరపల్లి డేవిడ్, కంచర్ల రోశయ్య, సారివేకొక్కు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిజాంపట్నం జెడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

పర్చూరు బొమ్మల సెంటర్లో నివాళులర్పిస్తున్న దృశ్యం

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న చీరాల ఎంఎల్‌ఎ కొండయ్య

జల్‌జీవన్ నిధులు మంజూరు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ రక్షిత మంచినీటి సరఫరా పథకం అభివృద్ధికి రూ.75 లక్షల జలజీవన్ మిషన్ నిధులు మంజూరైనట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ నిధులతో ప్రజలకు సమృద్ధిగా మంచినీటి సరఫరా చేసేందుకు పెదపులివర్రు రోడ్డులోని వేమవరం బ్రాంచ్ కెనాల్ పక్కన కొత్తగా బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇక్కడి నుండి రెండు కిలోమీటర్ల పైపులైన్లు ఏర్పాటు చేసి అవసరమైన నీటి మోటర్ల వినియోగానికి విద్యుత్ శాఖకు డిపాజిట్లు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఆ నీరు సంపు నుండి మార్కెట్ ట్యాంకు, అద్దేపల్లి ట్యాంకులకు కొత్త పైపులైను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గుంటూరుకు చెందిన రక్షిత మంచినీటి సరఫరా కాంట్రాక్టర్ రాంబాబు టెండరు దక్కించుకున్నట్లు తెలిపారు. త్వరలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

మహానటి సావిత్రి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

మహానటి సావిత్రి 90వ జయంతి వేడుకలు వడ్డివారి పాలెంలోని సావిత్రి గణేష్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను రంగుల తోరణాలు, రంగవల్లికలు, చిత్రం పాఠాలతో అలంకరించి ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన హెచ్‌ఎం వి బద్రీనాథ్ మాట్లాడుతూ సామాన్య పేద కుటుంబంలో జన్మించి వెండితెరపై వేల్పుగా ప్రకాశిం చడమే గాక 1962లో పాఠశాల స్థాపనకు ప్రధాన దాతగా ఎంతో సేవ చేశారని కొనియాడారు. సదాశ యంతో విద్యాలయాన్ని నెలకొల్పిన సావిత్రి ఆశయాలు అమలు చేయాలన్నారు. సావిత్రి స్థాపించిన పాఠశాల్లో విద్య నభ్యసించి ఎంతోమంది ప్రభుత్వ కొలువుల్లో ఉన్నత స్థాయిలో ఉండటం సంతోషదాయకం అన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలు పొందా లని, సమయం వృధా చేసుకోవద్దని అన్నారు. సర్పంచ్ వడ్డి లక్ష్మీ లక్ష్మోజీ మాట్లాడుతూ పాఠశాలో చదివిన వేల మంది ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని అన్నారు. పరిసర ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం బిసి హాస్టలు ఏర్పాటు చేస్తే సౌకర్యంగా వుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులచే కూచిపూడి నృత్యం, జానపద నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రధాన స్థానాలు పొందిన విద్యార్థులకు రూ.25వేల బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో సావిత్రి కథాస్రవంతి మచిలీపట్నం అధ్యక్షుడు బడే ప్రభాకర్, కొండవీటి ఈశ్వరరావు, శివకుమార్, మద్దెల ఉదయ భాస్కర్, అబ్బు రామనాథం, కొట్టి అనిల్, బెనర్జీ, వడ్డి హనుమంతుడు, శ్రీనివాసరావు, కేసును తిరుపతి వెంకయ్య, మొగలిపువ్వు, బాబూరావు, గాదె అంకమ్మ, బడే ప్రభాకర్ పాల్గొన్నారు.

సావిత్రికి నివాళులర్పిస్తున్న దృశ్యం

జాతీయ రహదారిపై ఆర్టీసీని ఢీ కొన్న లారీ

ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

ప్రజాశక్తి - మార్టూరు

జాతీయ రహదారిపై వెళ్తున్న ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడ్డు ఒక్కసారిగా పట్టుకుపోవడంతో బస్సు అదుపుతప్పి పక్కకు వెళుతుండగా వెనుక నుండి వచ్చిన లారీ బస్సును ఢీ కొట్టింది. ప్రమాదాన్ని ముందే గుర్తించిన డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేయడంతో పెను ప్రమాదం తప్పింది. మార్టూరు పోలీసు స్టేషన్ ఎదురుగా శనివారం ఘటన చోటుచేసుకుంది. గుంటూరు-2 డిపోకు చెందిన ఆర్టీసీ అల్ట్రా డీలక్స్ బస్సు గుంటూరు నుంచి ఒంగోలుకు ప్రయాణికులతో వెళుతున్న క్రమంలో మార్టూరు సమీపంలో స్టీరింగ్ రాడ్డు పట్టుకుపోవడంతో డ్రైవర్ నారాయణ బస్సుపై నియంత్రణ కోల్పోయాడు. బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్తుండగా ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా వెనక నుంచి వచ్చిన లారీ బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సుకి కుడి పక్కనున్న ప్రయాణికులు వెంటనే పక్కకు జరగడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల ప్రయాణికులు క్షేమంగా బయట పడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాలం చెల్లిన బస్సులు ఉపయోగించడం వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

నట్టల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిపోలు

రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా ఎపి పశు గణాభివృద్ధి సంస్థ, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సౌజన్యంతో గుత్తావారిపాలెం పశువైద్యాధికారి డాక్టర్ రోషన్ బేగ్ ఆధ్వర్యంలో మండలంలోని ఓలేరు గ్రామంలో పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శనివారం నిర్వహించారు. సర్పంచ్ మేరుగ రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో రేపల్లె ప్రాంతీయ ఎడి డాక్టర్ బి నాంచారయ్య మాట్లాడారు. ఓలేరు, వెంకటరాజు నగర్, కోళ్లపాలెం గ్రామాలకు చెందిన 52 మంది రైతులకు చెందిన 70 పశువుల గర్భకోశ సంబంధిత సమస్యలకు చికిత్స చేయించుకున్నారు. 34 దూడలు, 200 గొర్రెలకు నట్టాల నివారణ మందులు, పశువులకు అంతర, బాహ్య పరాన్నజీవుల నిర్మూలన మందులు, మినరల్ మిక్సర్ ప్యాకెట్లు అందించారు. లింగమార్పిడి గురించి వివరించారు. కార్యక్రమంలో ఆళ్లమూడి, జువ్వలపాలెం, నిజాంపట్నం, కూచినపూడి, బొబ్బర్లంక, తుమ్మల పశువైద్యాధికారులు డాక్టర్ మహేష్, డాక్టర్ షబీనా సుల్తానా, డాక్టర్ కరీముల్లా, డాక్టర్ హేమ ప్రియ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మీనాక్షి దేవి పశువులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఔత్సాహిక రైతులైన నీలా రవికుమార్, నాదెండ్ల సురేష్ బాబు, వేములపల్లి వరుణ్, వాకా వెంకట సాంబశివరావు, పశువైద్య సిబ్బంది గోపి, వినోద్, పద్మజ పాల్గొన్నారు.

యువకుడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి - మార్టూరు

పిల్లులను పెంచుకునే అంశంపై వివాదంలో షేక్ బాజీ అనే యువకుడిపై మరొక వ్యక్తి బాజి కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మార్టూరు సమీపంలోని గొట్టిపాటి నగర్‌లో శనివారం రాత్రి ఘటన చోటుచేసుకుంది. స్థానికులు స్పందించి వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు బాధితుణ్ణి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దాడి చేసిన వ్యక్తి తన చేతులు గాయపరచుకొని నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి తనపైనే హత్యాయత్నం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. సీఐ మాదినేని శేషగిరిరావు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

రైతాంగాన్ని కార్పొరేట్‌కు అప్పగించే కుట్ర

- విద్యుత్ ముసాయిదా బిల్లులు వెంటనే ఉపసంహరించాలి..
- 8, 9, 10 తేదీల్లో గ్రామాల్లో నిరసనలు
- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు..

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

దేశీయ రైతాంగం హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన 2025 విత్తన బిల్లు, విద్యుత్ బిల్లులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులోని ఎల్బీజీ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు బాటలు వేస్తూ, దేశీయ రైతాంగాన్ని పూర్తిగా కార్పొరేట్ వలలోకి నెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. విదేశీ విత్తన కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశ్యంతో, రైతుల సాంప్రదాయ విత్తనాలపై హక్కులను హరించే కుట్రను కేంద్రం అమలు చేస్తోందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లులకు వ్యతిరేకంగా ఈనెల 8, 9, 10వ తేదీల్లో గ్రామాల్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్రాల పరిధిలో ఉండగా కేంద్రం అధిక జోక్యంతో ఫెడరల్ స్ఫూర్తిని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. కేంద్రం ఎదుట రాష్ట్రప్రభుత్వం వంగిపోవడం సిగ్గుచేటన్నారు. రైతు రక్షణ లేకుండా బిల్లులు తీసుకురావడం అనేది కార్పొరేట్ ఒత్తిళ్లకు లొంగిన చర్య అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ నకిలీ విత్తనాల నిర్వచనం లేకుండా, వాటిపై చర్యలు లేకుండా రూపొందించిన ఈ ముసాయిదా బిల్లు పూర్తిగా కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా ఉందని పేర్కొన్నారు. మొలక, పూత, దిగుబడి అన్నింటిపై హామీ లేకుండా రైతుని మోసగించే బిల్లులు ఇవే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ బ్రాండెడ్ విత్తనాలనే వాడాలని బలవంతం చేస్తూ, రైతుల సాంప్రదాయ విత్తన భద్రపరిచే హక్కును హరిస్తున్నారని తీవ్రంగా ఖండించారు. విత్తన ధరలు పెరుగుతాయి, దిగుబడి హామీ లేదు, మొత్తం వ్యవసాయ రంగం కార్పొరేట్ల ఆధీనంలోకి వెళ్లిపోతుందని హెచ్చరించారు.

రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టే ఈ రెండు ముసాయిదా బిల్లులను ఉపసంహరించే వరకు పోరాటం కొనసాగుతుందని కిసాన్ మోర్చా నాయకులు స్పష్టం చేశారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్

నిబద్ధతతో పనిచేయాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి వద్ద శనివారం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె.రాజదిబోరా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజ యమ్మ, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పురపాలక సంఘం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియ, బాపట్ల మునిసిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, దివ్యాంగుల సంఘ నాయకులు కలసి జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల ప్రభుత్వ బధిరుల పాఠశాల విద్యార్థినులచే వందేమాతర గీతాన్ని సైగల ద్వారా ఆలపించారు. ఈ కార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సంబంధించి కార్యాలయంలో ఫర్నిచర్ ఏర్పాటుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ర్యాంపులు, ఆర్టీసీ బస్సుల్లో ఇబ్బంది లేకుండా సీట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని దివ్యాంగుల విద్యార్థులకు, ఉద్యోగులకు చాలా మేలు కలిగే కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల గ్రంథాలయ చైర్మన్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

హోంగార్డుల సేవలు మరువలేనివి..

ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు మరువలేనివని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. 63వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కవాతుకు ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, ముఖ్యఅతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై నుండి పెరేడ్ గ్రౌండ్‌లోని హోంగార్డ్స్ ప్లటూన్స్‌ను పరిశీలించారు. తదుపరి పరేడ్ కమాండర్ ఎస్పీ గారి యొక్క అనుమతితో కవాతును ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా పనిచేస్తూ ప్రజల దష్టిలో హెూంగార్డులు కూడా పోలీస్ శాఖలో కీలక పాత్ర పోషించటంలో చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రకాశం జిల్లాలో మొత్తం 696 హెూంగార్డులు (వీరిలో 83 మంది మహిళలు) విధులు నిర్వహిస్తున్నారని, హెూంగార్డు పోలీసు శాఖలో అంతర్భాగమని తెలిపారు.

విధి నిర్వహణలో మరణించిన హెూంగార్డ్స్ కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా సర్వీసులో మరణించినా లేదా ఉద్యోగ విరమణ అయ్యే హెూమ్ గార్డుకి జిల్లా హెూంగార్డ్స్ యూనిట్ మొత్తం నుండి ఒక రోజు వేతనం వారికి అందిస్తున్నామని తెలిపారు.

జిల్లా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించి మరణించిన హెూంగార్డ్ మారుతికుమార్ రెడ్డి సతీమణి తేజశ్వనికి హెూంగార్డ్స్ ఒకరోజు వేతనము చెక్కు రూ.4,78,540ను, ఉద్యోగ విరమణ పొందిన జానకి రామయ్యకు హెూంగార్డ్స్ యొక్క ఒకరోజు వేతనము చెక్కు రూ.4,80,670 చెక్కును అందజేశారు.

మొంథా తుఫాన్ సమయంలో సమర్ధవంతంగా విధులు విర్వహించిన హెూమ్ గార్డ్స్ ను ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. హెూమ్ గార్డ్స్ స్పోర్ట్స్‌మీట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అనంతరం ఎస్పీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు సాగే హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ చిరంజీవి, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పి కె.శ్రీనివాసరావు, సీఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, పాండు రంగారావు, ఆర్ఐ రమణా రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది, హెూమ్ గార్డ్స్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

మొక్కుబడిగా మెగా పీటీఎం

విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసమంటూ రాష్ట్రప్రభుత్వం నూతనంగా తెచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు (మెగా పీటీఎం) మొక్కుబడిగా సాగాయి. ప్రకాశం, బాపట్ల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించిన సమావేశాల్లో అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యల ప్రస్తావన రాకుండా,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, విద్యారంగంలో అమలు కానున్న విధానాల గురించి చెప్పారు. విద్యార్థులతో కలసి భోజనాలు చేశారు. ఎంపిక చేసిన విద్యార్థులు, తల్లిదండ్రుల చేత మాత్రమే సమావేశాల్లో మాట్లాడించారు. మధ్యాహ్న భోజనం బాగుండటం లేదంటూ కొన్ని చోట్ల ఫిర్యాదులు వచ్చాయి. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, పిల్లలు ఎలా చదువుతున్నారు, ఏ సమయంలో ఏం చేస్తున్నారు, ఎలా సమయాన్ని గడుపుతున్నారో నిశితంగా గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అధికారులు చెప్పారు. మంచితరం రావాలంటే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వసనీయత పెంచడానికి చేస్తున్న కషిలో భాగంగానే మెగా పీటీఎం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాల గురించి, సక్రమంగా జరగని విద్యాభోధన గురించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న విషయాల గురించి ఎక్కడా ప్రస్తావన లేదు.

బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏటా పంటలు చేతికందే దశలో లేదా సాగు ప్రారంభంలో కురుస్తున్న ఈ వర్షాల కారణంగా వరి పండించిన మాగాణి రైతులు, పత్తి, మిరప, శనగ, మినుము పంటలు సాగు చేసిన మెట్ట రైతులు నష్టపోతున్నారు. ఇలా పంట నష్టంతో పాటు రైతు సాగు చేసిన ఏ పంటకు కూడా కనీస మద్దతు ధర లేకుండా పోతుంది. శనగ, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు ధర లేదు. బాపట్ల జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపట్టారు. కానీ తేమ శాతం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకునే పరిస్థితి లేక తేమ శాతం 17కి మించి ఉంటుంది. దీంతో ధాన్యం అమ్మకాల్లో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. తేమ ఎక్కువగా ఉన్నందున రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరపై ధాన్యం అమ్మవలసి వస్తుంది. వరుసగా రోజుల తరబడి కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్యుల జీవనం కష్టంగా మారుతుంది. రోజువారీ కూలీ పనుల ఉండడం లేదు.మత్స్యకారులుతమ వేట నిలచిపోవడంతో నష్టపోతున్నారు.

పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో వేగం పెంచేందుకంటూ జిల్లాల్లోని ఆర్‌డివో కేంద్రాల్లో డివిజనల్ అభివద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేశారు. పదోన్నతి పొందిన మండల అభివృద్ధి అధికారులను డిడివోలుగా నియమించారు. పంచాయితీరాజ్, డ్వామా,నీటిపారుదల తదితర శాఖలను డివిజనల్ కార్యాలయాల ద్వారా పర్యవేక్షించనున్నారు. బాపట్ల జిల్లాలో చీరాల, రేపల్లే, బాపట్ల కేంద్రాలుగా డివిజనల్ అభివద్ధి అధికారి కార్యాలయాలు ఏర్పాటయ్యాయి.

గ్రామ సచివాలయాలకు అనుబంధంగా ఏర్పాటు అయిన రైతు సేవా కేంద్రాలు నిర్వీర్యం అవుతున్న క్రమంలో రాష్ట ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతన్న మీ కోసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు నవంబరు నెల 24 నుంచి 29 వరకు రైతన్న మీ కోసం అంటూ వారోత్సవాలు నిర్వహించి గత బుధవారం వర్క్ షాప్ కార్యక్రమాన్ని జరిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి, రైతులు వ్యవసాయంలో అధిక మోతాదులో క్రిమి సంహారక మందులను ఉపయోగించి, అధిక మొత్తం వెచ్చించి, దిగుబడి లేక నష్టాలకు గురవుతున్నారని తెలిపారు. రైతులు భూసార నాణ్యతను పరీక్ష చేయించుకుని, భూసార ధ్రువీకరణ పత్రాలను పొందాలని, తద్వారా భూమి నాణ్యత తెలుసుకుని, ఆ భూమికి కావాల్సిన ఎరువులను అవసరం మేరకు వినియోగించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందాలని సూచించారు. రైతులు భూమిలో ఒకే పంటను కాక పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని వర్క్షాపులో తెలిపారు. కానీ రైతు సేవా కేంద్రాల్లో భూసార పరీక్షలకు కావలసిన పరికరాలు గానీ, తగిన సిబ్బంది గానీ లేరు. సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి వివరించేవారు లేరు. రైతులకు కావలసిన ఎరువులు సక్రమంగా అందుతున్న పరిస్థితి లేదు. పొగాకు సాగు వద్దన్నారు. ప్రత్యామ్నాయంగా ఏ పంటలు సాగు చేయాలి అన్న దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. ఏ పంట సాగు చేసినా ధర ఉండడం లేదు. మొక్కుబడి కార్యక్రమాలు కాకుండా రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలి.

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాల కారణంగా బాపట్ల జిల్లాకు మొత్తంగా రూ.370.02 కోట్లు నష్టం వాటిల్లింది. 220 గ్రామాల పై ప్రభావం చూపింది. 30 గ్రామాలు నీట మునిగాయి, జిల్లాలో 31,490 కుటుంబాలు వివిధ రకాలుగా తుపాను కారణంగా నష్టపోగా, 21,894 మంది నిరాశ్రయులై పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందారు.13,260 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి.ఈనేపథ్యంలో బాపట్ల జిల్లాలో కేంద్ర బందం పర్యటించింది. జిల్లాలో 13,974 మత్స్యకార కుటుంబాలు, 8,260 చేనేత కుటుంబాలు నష్టాన్ని చవిచూచాయని,18,768 మంది రైతులకు రూ.31.21 కోట్లు, ఉద్యాన పంటలకు రూ.3.01 కోట్లు నష్టం వచ్చిందని అధికారులు కేంద్ర బందం దృష్టికి తీసుకెళ్ళారు. జల వనరులశాఖకు చెందిన చెరువులు, పంట కాల్వలు 365 ప్రాంతాలలో దెబ్బతినడంతో రూ.53.04 కోట్లు నష్టం వచ్చిందని, గ్రామీణ ప్రాంతాలలో 76 రహదారులు దెబ్బతినగా పంచాయతీరాజ్ కు రూ.76 కోట్లు నష్టం, ఆర్ అండ్ బి రహదారులు దెబ్బతిని రూ.139 కోట్లు నష్టం జరిగినట్లు తెలిపారు. కాని నేటికి రాష్టం నుంచి కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందిన పరిస్థితి లేదు. రాష్టప్రభుత్వం అయినా రైతులకు పంట నష్ట పరిహారం అందించాల్సి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా